అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 07 జనవరి 2026 పేజీలు : 04

బెల్ట్ షాపు మూసివేయాలని వైసిపి భారీ ధర్నా

బెల్ట్ షాపు మూసివేయాలని బైఠాయించిన దీపిక

రాస్తా రోకో చేస్తున్న వైసీపీ శ్రేణులు

- మూడు గంటల పాటు ఆందోళన

చిలమత్తూరు జనవరి 6 ప్రభాతవార్త

చిలమత్తూరు మండలంలోని కొడికొండ చెక్ పోస్ట్ లో ఉన్న మద్యం బెల్ట్ షాపును వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. బార్ తలపించే రీతిలో బెల్ట్ షాపు ఇక్కడ నడుస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొంటూ దీపిక ఇతర మహిళ నాయకురాళ్లు ఏకంగా మద్యం షాపులో దాదాపు 3 గంటల సేపు బైఠాయించారు. మరోవైపు నియోజకవర్గ ముఖ్య నేత వేణు రెడ్డి ఆధ్వర్యంలో కొడికొండ అమరాపురం ప్రధాన రహదారిపై రెండు గంటల సేపు రాస్తారోకో జరిగింది. ఊహించని రీతిలో వైసిపి ఆందోళన చేయడంతో అటు ఎక్సైజ్ అధికారులు ఇటు మద్యం వ్యాపారులు షాక్ తిన్నారు. హిందూపురం రూరల్ ఇన్స్పెక్టర్ జనార్ధన్, చిలమత్తూరు ఎస్సై, సిబ్బంది అక్కడికి చేరుకొని ఆందోళన చేస్తున్న వారితో రాస్తారోకో విరమించాలని స్పష్టం చేశారు. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపును మూసి వేయించేదాకా ఆందోళన విరమించబోమని వారు పట్టుబట్టారు. చంద్రబాబు డౌన్ డౌన్.. బాలకృష్ణ డౌన్ డౌన్ అంటూ వారు నినాదాలు చేశారు. రాస్తారోకోతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో బలవంతంగా వేణురెడ్డి, ఇతర నాయకులను అరెస్టు చేసి చిలమత్తూరు పోలీస్ స్టేషన్ తరలించారు. కాగా సిఐ జనార్ధన్ మద్యం దుకాణాన్ని మూసి వేయించారు. ధర్నా కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, కురుబ విభాగం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శివకుమార్, పార్టీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు కవిత రెడ్డి, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను పరిశీలించిన కలెక్టర్, ఎస్పి

జాతీయ రహదారి పనులు జరుగుతున్న ప్రాంతంలో సిఎండి జగదీష్ కదంతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎస్పి

-'గిన్నీస్' రికార్డు సాధన అంశాలను వివరించిన సిఎండి జగదీష్ కదం

శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 06, ప్రభాతవార్త ప్రతినిధి:

బెంగళూరు విజయవాడ ఎకనామిక్ కారిడార్ లో భాగంగా పుట్టపర్తి మండలం వానవోలు వంకరకుంట మధ్య జాతీయ రహదారి 544జి ప్యాకేజీ 2 లో సోమవారం చేపట్టిన జాతీయ రహదారి పనులను మంగళవారం జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ పరిశీలించారు. జాతీయ రహదారి 544 జి - బెంగుళూరు విజయవాడ ఎకనమిక్ కారిడార్ పై నాలుగు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ లను సాధించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు రాజ్ ఫత్ ఇన్ఫ్రాకాన్ ప్రయివేట్ లిమిటెడ్ సిఎండి జగదీష్ కదం కలెక్టర్, ఎస్పీలకు వివరించారు. ఈ సందర్భంగా రహదారి నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని మొత్తం కలియతిరిగి పరిశీలించారు. 52 కిలోమీటర్ల దూరం కంటిన్యుయస్ బ్యిటుమనస్ రోడ్డును 7 రోజుల పాటూ నిరంతరాయంగా నిర్మాణాన్ని సాగించి రికార్డు సాధిస్తామన్న ధీమాను నిర్మాణ సంస్థ సిఎండి వ్యక్తం చేశారు. అలాగే తాము వేస్తున్న రోడ్డు 11.5 మీ వెడల్పు తో మూడు లేన్ల రోడ్డుగా ఉంటుందని ఇక ఈ మొత్తం దూరాన్ని సింగిల్ లేన్ గా పరగణిస్తే మొత్తం 156 కిలోమీటర్ల సింగిల్ లేన్ రోడ్డు అవుతుందని కలెక్టరుకు వివరించారు. ఇది తాము చేస్తున్న ఈ ప్రయత్నాలలో మొదటి రికార్డుకు సంబంధించినవని, అదేవిధంగా అత్యంత ఎక్కువ మొత్తంలో బ్యిటుమనస్ కాంక్రీట్‌కు సంబంధించిన నిర్మాణ సామగ్రిని వినియోగించడం అనేది తమ రెండవ రికార్డు అవుతుందని చెప్పారు. అలాగే 24 గంటలలో అత్యంత పొడవైన రోడ్డు నిర్మాణం లో కూడా రికార్డు సాధించడానికి ప్రయత్నిస్తున్నామని, దీంతో పాటూ 24 గంటలలో అత్యంత ఎక్కువ బ్యిటుమనస్ కాంక్రీట్ ను ఉపయోగించడం కూడా మరొక రికార్డు అవుతుందన్నారు. ఈ భారీ కార్యక్రమంలో సుమారు 600 మంది కి పైగా కార్మికులు, ఇంజనీర్లు పని చేస్తున్నారని, అందరి సహకారంతో రికార్డులను సాధిస్తామన్న ధీమా వ్యక్తం చేశారు. జాతీయ రహదారి నిర్మాణంలో జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, లక్ష్యం మేర నిర్ణీత సమయంలో రహదారి నిర్మాణాన్ని పూర్తి చేసి గిన్నిస్ రికార్డు సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి తాసిల్దార్ కళ్యాణ్‌చక్రవర్తి, నిర్మాణసంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

బెస్ట్ యూనివర్సిటీలో విదేశీయులు

యూనివర్సిటీ ప్రతినిధులతో విదేశీయులు

యూనివర్సిటీ వంగడాలను పరిశీలిస్తున్న విదేశీయులు

గోరంట్ల, జనవరి 6 ప్రభాతవార్త

బెస్ట్ ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయంలో మంగళవారం విదేశీ ప్రతినిధులు మానవ విలువలు మరియు అంతర్గత వృద్ధిపై చర్చలతో స్ఫూర్తిదాయకంగా నిలిచారు. భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం (బిఇఎస్‌టిఐయు) వివిధ దేశాల నుండి వచ్చిన విశిష్ట విదేశీ ప్రతినిధులకు ఆతిథ్యం ఇచ్చే అవకాశం లభించింది. వారు మానవ విలువలు, స్వీయవృద్ధి మరియు అంతర్గత సమతుల్యతలో పాతుకుపోయిన స్ఫూర్తిదాయకమైన దృక్పథాలను పంచుకున్నారు. ఈ సెషన్‌లు క్యాంపస్‌లో లోతైన ప్రతిబింబం, అభ్యాసం మరియు ప్రపంచ ఐక్యత యొక్క వాతావరణాన్ని పెంపొందించాయి. ఆస్ట్రియాకు చెందిన కార్ల్ గోర్ట్ మానవ విలువలపై ప్రసంగించారు, సనాతన ధర్మం ద్వారా ప్రేరణ పొందిన తన పరివర్తన ప్రయాణం మరియు లోతైన అంతర్దృష్టులను పంచుకున్నారు. జర్మనీకి చెందిన ఆండ్రియాస్ "విడతల పని పోటీ ఒత్తిడిని తగ్గించడం లేదా తొలగించడం" అనే అంశంపై ప్రసంగించారు, ఆధునిక జీవితంలో అంతర్గత సమతుల్యత మరియు మానసిక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఇందులో ఇతర ప్రముఖ ప్రతినిధులతో పాటు రెనాటా దోస్సీ (క్రొయేషియా), నేలు, ఆషే (కజకిస్తాన్), బ్రాండన్ (ఆస్ట్రేలియా) ఉన్నారు. ప్రతి ఒక్కరూ సమగ్ర విద్య, అంతర్ సాంస్కృతిక అవగాహన యొక్క విశ్వవిద్యాలయం యొక్క దృష్టికి అర్థవంతంగా దోహదపడ్డారు. విశ్వవిద్యాలయం యొక్క దృఢమైన మౌలిక సదుపాయాలు, ప్రశాంతమైన క్యాంపస్ పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, రాయలసీమ వంటి గ్రామీణ ప్రాంతాలలో విద్య, ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడంలో బెస్ట్ ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను ప్రతినిధులు ప్రశంసించారు. విశ్వవిద్యాలయ యాజమాన్యం వారి హృదయపూర్వక ఆతిథ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకున్న కార్యక్రమాలకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

- యూనివర్సిటీని సందర్శించిన ఆస్ట్రియా, జర్మనీ, కజకిస్తాన్, ఆస్ట్రేలియా, కోయేషియా దేశీయులు
- మానవతా విలువలు, సనాతన ధర్మంపై విశ్లేషణాత్మక ప్రసంగం
- యూనివర్సిటీ వ్యవసాయ పరిశోధనలను పరిశీలించిన విదేశీయులు

నరిగమ్మ దేవాలయాన్ని పరిరక్షించుకుందాం

- బహిరంగ సభలో బిజెపి నేతల పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్

సభకు హాజరైన బిజెపి, విహెచ్‌పి నేతలతోపాటు భక్తులు

అనంతపురం సిటీ, జనవరి 6 ప్రభాతవార్త

అత్యంత పవిత్రమైన నరిగమ్మ దేవాలయాన్ని సమిష్టిగా పోరాడి పరిరక్షించుకుందామని బిజెపి నేతలు పిలుపునిచ్చారు. నగర సమీపంలోని కళ్యాణదుర్గం రోడ్డులోనున్న నరిగమ్మ దేవాలయాన్ని రోడ్డు విస్తరణలో భాగంగా అధికారులు తొలగిస్తున్న నేపథ్యంలో ఇటీవల వివాదం ఏర్పడింది. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సృంగేరి విరూపాక్ష పీఠాధిపతి, విద్య నృసింహభారతి అనంత బ్రాహ్మణ సేవా సంస్థ అధ్యక్షులు వంశీకృష్ణ, పంచముఖ ఆంజనేయస్వామి వ్యవస్థాపకులు రాఘవేంద్ర, సినిమా మిషన్ ఆత్మప్రభు నందు, బోనగిరి క్షేత్ర వ్యవస్థాపకులు ఈశ్వరస్వామి, బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, బిజెపి సెల్స్ రాష్ట్ర కన్వీనర్ చిరంజీవిరెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డిలతోపాటు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగరానికి దూరంగా ఉన్నప్పటికీ రోడ్డు విస్తరణ పేరిట ఎంతో పవిత్రమైన నరిగమ్మ దేవాలయాన్ని తొలగిస్తుండటం అప్రజాస్వామికమన్నారు. నగరంలో ఇతర మతాలకు చెందిన కట్టడాలు రోడ్డుకు అడ్డంగా ఉన్నప్పటికీ వాటిని తొలగించకుండా ఏకపక్షంగా అధికారులు వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. నరిగమ్మ దేవాలయాన్ని తొలగించనీయకుండా హిందువులంతా సంఘటితమై ఉద్యమాన్ని ఉధృతం చేద్దామని వారు పిలుపునిచ్చారు. సభకు పెద్ద ఎత్తున నగర ప్రజలు, భక్తులు హాజరయ్యారు.

పశుసంపద వృద్ధితో ఆర్థిక వృద్ధి సాధ్యం

- పాల ఉత్పత్తి పెంపే లక్ష్యంగా సమగ్ర కార్యాచరణ రూపొందించాలి - జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, హాజరైనసంబంధింత శాఖల అధికారులు దృశ్యం

పుట్టపర్తి (కలెక్టరేట్), జనవరి 6, ప్రభాతవార్త

జిల్లాలో పశుసంపద వృద్ధితో గ్రామీణ ఆర్థిక వృద్ధి సాధ్యం అవుతుందని, ఈ మేరకు శ్రీ సత్య సాయి జిల్లాలో పశుసంపద రంగాన్ని మరింత బలోపేతం చేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను గణనీయంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పశుసంవర్ధక శాఖ అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 13 మొబైల్ వెటర్నరీ యూనిట్లు 1962 కాల్ సెంటర్ ద్వారా 24/7 సేవలు అందిస్తున్నాయన్నారు. జిల్లాలో పాల ఉత్పత్తి కొన్ని జిల్లాలతో పోలిస్తే తక్కువగా ఉన్నందున దీనికి కారణాలు విశ్లేషించి పాల దిగుబడి పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పశుసంపద రంగం ద్వారా జిల్లా జీడీపీ వృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్న ఆయన, మండల స్థాయిలో పశుపోషణ ఆధారిత కార్యక్రమాల ద్వారా లక్ష్యంగా జీడీపీ వృద్ధి సాధించేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. రాష్ట్రంలోనే అత్యధిక మటన్ ఉత్పత్తి చేసే జిల్లాగా శ్రీ సత్య సాయి జిల్లా నిలిచిందని, ఈ స్థానాన్ని మరింత బలోపేతం చేసేందుకు మెరుగైన జాతి అభివృద్ధి, వ్యాధి నియంత్రణ, మార్కెట్ అనుసంధానం పెంచాలని కలెక్టర్ తెలిపారు. డెయిరీ అభివృద్ధి సంఘాల పనితీరును సమీక్షించి.. పాలును నేరుగా బల్క్ మిల్క్ కూలర్ల కు విక్రయించేలా సంఘాలను ప్రోత్సహించి రైతులకు మెరుగైన ధరలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే జిల్లాలోని డైరీలను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. డైరీ రంగాన్ని లాభదాయకంగా, ఆదర్శంగా తయారు చేయాలని సూచించారు. మడకశిర మండలం గుడిబండ గ్రామంలో ఉన్న భూమి, మౌలిక వసతులు, యంత్ర సామగ్రి వివరాలతో కూడిన పూర్తి సమాచారాన్ని ఈ నెల 19వ తేదీలోపు సమర్పించాలని ఆదేశించారు. డెయిరీ అభివృద్ధి కోసం నాలుగు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసి, సమగ్ర వ్యాపార నమూనాను అదే తేదీన ప్రెజెంటేషన్ రూపంలో సమర్పించాలని తెలిపారు. స్వర్ణ ఆంధ్ర 2047 లక్ష్యాలకు అనుగుణంగా పాల-మాంసం-గుడ్ల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి, రైతుల ఆదాయం రెట్టింపు, గ్రామీణ ఉపాధి కల్పన, వ్యాధి రహిత పశుసంపద, కీలక పనితీరు సూచికల్లో 15 శాతం వృద్ధి సాధించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. డ్వాక్రా సంఘాల ద్వారా కేంద్రీకృత పశువుల మేత తయారీ, మార్కెటింగ్‌ను ప్రోత్సహించాలని, పాల ఉత్పత్తి పెంచేందుకు కాల్షియం ఒరల్ సప్లెమెంట్ సిరప్ వినియోగాన్ని విస్తృతం చేయాలని సూచించారు. సెక్స్ సార్టెడ్ సీమెన్ కార్యక్రమం, ఫర్టిలిటీ క్యాంపుల అమలును పర్యవేక్షించి లక్ష్యంగా ఉన్న 15,000 డోసుల పంపిణీని సకాలంలో పూర్తిచేయాలన్నారు. పీప్ మరియు గోట్ రంగంలో రూ.600 కోట్ల విలువైన జంతు ఇండక్షన్ లక్ష్యాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలోనే సాధించాలని, నెలవారీ లక్ష్యాలతో పట్టిక సమర్పించాలని డీఆర్‌డీఏ శాఖను ఆదేశించారు. సెర్ప్‌తో సమన్వయంతో స్వయం సహాయక సంఘాలకు పశుసంపద ఆధారిత జీవనోపాధి యూనిట్లను వేగంగా మంజూరు చేయాలని తెలిపారు. ఉపాధి హామీ కింద మినీ గోకులాలు, పశుషెడ్లు, శాశ్వత పశు మేత పంటలు, ఇంటిగ్రేటెడ్ అనిమల్ హాస్టల్స్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, ప్రతి నియోజకవర్గానికి ఒక అనిమల్ హాస్టల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ యూనిట్లు, నాటుకోడి పెంపకం అభివృద్ధిపై అధ్యయనం చేసి, సుగుణ చికెన్‌తో అనుసంధానం సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న వివిధ అంశాలను, పథకాలపై కులంకషంగా చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక అధికారి శుభదాస్, డ్వామా, డిఆర్డిఏ పిడిలు విజయ్ ప్రసాద్, నరసయ్య, పశు సంవర్ధక శాఖ సహాయ అధికారులు, మండల పశు వైద్యాధికారులు, వెటర్నరీ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పేద ఖైదీలకు సహాయంను మరింత ప్రభావవంతంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

పుట్టపర్తి, జనవరి 6, ప్రభాతవార్త

పేద ఖైదీలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా జైల్లోనే ఉండి పోకుండా న్యాయం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన "పేద ఖైదీలకు సహాయం" పథకం అమలును మరింత ప్రభావవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో, జిల్లా న్యాయసేవల ప్రాధికార సంస్థ (డిఎల్ఎస్ఎ) కార్యదర్శి ఎన్.రాజశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ అధ్య క్షతన జిల్లా స్థాయి సాధికార కమిటీ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ కార్య దర్శి ఎన్.రాజశేఖర్ కలెక్టర్ మాట్లాడుతూ, డిఎల్ఎస్ఏ సిఫారసుల మేరకు నివేదిక అందిన తేదీ నుంచి ఐదు రోజులలోపు జామీనుకు (ష్యూరిటీ) సంబంధించిన నిధుల విడుదలకు జిల్లా స్థాయి సాధికార కమిటీ ఆదేశాలు జారీ చేయాలని వివరించారు. మార్గదర్శకాలు అనుసరించి అన్ని అర్హత కలిగిన కేసులను డిఎల్ఎస్ఏ కార్యదర్శి జిల్లా స్థాయి సాధికార కమిటీ ముందు ఉంచడం జరుగుతుందన్నారు. ప్రతి నెల మొదటి మరియు మూడవ సోమవారం ఆ రోజులు సెలవు అయితే తదుపరి పని దినంలో సాధికార కమిటీ సమావేశమై, డిఎల్ఎస్ఏ సిఫారసు చేసిన కేసులను పరిశీలించాలని తెలిపారు. పరిశీలన అనంతరం, విచా రణలో ఉన్న "పేద ఖైదీలకు సహాయం" పథకం కింద ఆర్థిక సహాయం అవసరమని కమిటీ సిఫారసు చేస్తే, ఒక్కో ఖైదీకి గరిష్ఠంగా రూ.50వేల వరకు అవసరమైన మొత్తాన్ని కమిటీ నిర్ణయం తీసుకున్న తేదీ నుంచి ఐదు రోజులలోపు ఫిక్స్డ్ డిపాజిట్ లేదా ఇతర తగిన విధానంలో న్యాయ స్థానానికి అందుబాటులో ఉంచేలా ఆదేశించవచ్చన్నారు. ఈ నిర్ణయాన్ని అదే సమయంలో ఈమెయిల్ ద్వారా డిఎల్ఎస్ఏ, జైలు అధికారులకు తెలియజేయాలన్నారు. ఏదైనా కారణంగా ఐదు రోజుల లోపు కోర్టులో నిధులు జమ కాకపోతే, ఖైదీ విడుదల జరగకపోతే, ఆరవ రోజున జైలు అధికారులు ఈ విషయాన్ని డిఎల్ఎస్ఏకు తెలియ జేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, జరిమానా మొత్తాన్ని చెల్లించలేక దోషిగా తేలిన వ్యక్తి జైలు నుంచి విడుదల కాకపోతే, సంబంధిత జైలు సూపరింటెండెంట్ ఏడు రోజుల లోపు డిఎల్ఎస్ఏ కార్యదర్శికి సమా చారం ఇవ్వాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఖైదీ ఆర్థిక స్థితిగతులను జైలు సందర్శక న్యాయ వాది, పారా లీగల్ వాలంటీర్, జిల్లా ప్రొబేషన్ అధికారి తదితరుల సహ కారంతో ఏడు రోజుల లోపు పరిశీలిం చాలని సూచించారు. మార్గదర్శకాలు నిబంధనల మేరకు ఖైదీ విడుదల కోసం కోర్టులో జమ చేయాల్సిన జరిమానా మొత్తంగా రూ.25వేల వరకు సాధికార కమిటీ మంజూరు చేయవచ్చని, ఆ మొత్తానికి మించిన ప్రతిపాదనలకు పర్యవేక్షణ కమిటీ ఆమోదం అవసరమని తెలిపారు. ఇటువంటి అర్హత గల కేసులను గుర్తించేందుకు జిల్లాలోని అన్ని జైళ్ల డిప్యూటీ సూపరింటెండెంట్లకు తగిన ఆదేశాలు జారీ చేయాలని, పేద ఖైదీలకు సహాయ్థ పథకం అమలును జిల్లాలో మరింత ప్రభావ వంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సబ్ జైల్ అధికారులు ఉమామహేశ్వర నాయుడు, శివరామకృష్ణ, హనుమప్ప ఏ.హుస్సేన్, డిఆర్డిఏ పిడి నరసయ్య, డిఎల్ఎస్ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నామనాంకపల్లిలో స్వల్ప ఉద్రిక్తత

- జాతరకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అడ్డుకున్న పోలీసులు
- అనుమతి తీసుకున్నా ఎలా అడ్డుకుంటారని పోలీసులను ప్రశ్నించిన పెద్దారెడ్డి

కేతిరెడ్డి పెద్దారెడ్డిని అడ్డుకుంటున్న పోలీసులు

తాడిపత్రిఅర్బన్, జనవరి 6 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండలం నామనాంకపల్లిలో మంగళవారం జరిగిన పెద్దమ్మతల్లి జాతరకు హాజరైన తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. నామనాంకపల్లిలో జరిగిన పెద్దమ్మతల్లి జాతరలో మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి పాల్గొన్నారు. పెద్దారెడ్డి పెద్దమ్మతల్లి జాతరకు వెళ్లడానికి పోలీసుల అనుమతి తీసుకొని ఇంటింటికి తిరుగుతుండడంతో పోలీసులు అడ్డుకున్నారు. జాతర కోసమని అనుమతి తీసుకొని ఇంటింటికి తిరగడం సమంజసం కాదంటూ పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకోవడంతో వైసిపి నాయకులకు పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. పెద్దారెడ్డి పోలీసులతో తనను గ్రామంలోని 20 గృహాల వారు పిలిచారని అన్ని ఇళ్లకు వెళ్లాలని తిరుగుతానని పట్టు పట్టారు. అనుమతి తీసుకున్నా పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి గ్రామానికి వస్తున్నారని సమాచారంతో శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం అవుతుందని పెద్దారెడ్డిని అడ్డుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. పోలీసులు పెద్దారెడ్డికి నచ్చజెప్పి నామనాంకపల్లి గ్రామం నుంచి వెళ్లాలని చెప్పడంతో ఆయన పెద్దమ్మతల్లిని దర్శించుకుని గ్రామాన్ని వదిలి వెళ్లడంతో సమస్య సద్దుమనిగింది.

పోలీసులతో మాట్లాడుతున్న పెద్దారెడ్డి

మార్చి 31లోపు అనధికార భవనాలను క్రమబద్ధీకరించుకోండి

- కమిషనర్ బాలాస్వామి

అనంతపురం జనవరి 6 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిన అనధికారికంగా కట్టిన భవనాలను క్రమబద్ధీకరించుకోవడానికి మార్చి 31 వరకు గడువు ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర ప్రజలను కోరారు. ఇందులో భాగంగా మంగళవారం ఆయన ఛాంబర్‌లో ఎల్‌టిపిలు, టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన సంబంధిత ప్లానింగ్ సెక్రటరీలకు, ఎల్‌టిపీలతో మాట్లాడుతూ భవనాల క్రమబద్ధీకరణకు మీ పరిధిలో ఉన్న వారికి చైతన్యం చేసి సకాలంలో దరఖాస్తులు చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైసెన్స్‌డ్ ఇంజనీరు (ఎల్‌టిపిలు), టౌన్‌ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్టిపిల సమావేశంలో మాట్లాడుతున్న నగర్ కమిషనర్ భాగస్వామి

ఆల్ఇండియాసౌత్ జోన్ అథ్లెటిక్స్ పోటీలకు పిల్లలపల్లి విద్యార్థి ఎంపిక

బ్రహ్మ సముద్రం జనవరి 6 ప్రభాతవార్త

ఆల్ ఇండియా పరుగు పందాల పోటీకి ఎంపికైన విద్యార్థి

మండలపరిధిలోని పిల్లల పల్లి గ్రామానికి చెందిన నాగరాజు, నారాయణమ్మ, దంపతుల కుమారుడు జి.మధు అనంతపురం జిల్లా ఆర్ట్స్ కాలేజ్ నందు శ్రీకృష్ణదేవరాయలు యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన సౌత్ జోన్ జిల్లా అథ్లెటిక్స్ పోటీలలో 100 మీటర్ల మరియు 200 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం నిలిచి ఆల్ ఇండియా కు ఎంపికైనట్లు కోచ్ ఇబ్రహీం తెలియజేశారు. మధు త్వరలో కర్ణాటక రాష్ట్రం మంగళూరులో ఈనెల 12 తేదీ నుండి 16 తేదీ వరకు జరగబోయే ఆల్ ఇండియా లెవెల్ పోటీలలో పాల్గొననున్నట్లు తెలియజేశారు. మధుని పలువురు క్రీడాకారులు గ్రామ పెద్దలు అభినందించారు.

ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ.. రైతులు సర్వత్రా హర్షం

శెట్టూరు, జనవరి 06 ప్రభాతవార్త

పట్టాదారు పాసుపుస్తకాలనుపంపిణీ చేస్తున్న అధికారులు నాయకులు

ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగానే కూటమి ప్రభుత్వం రాజ ముద్రతో క్రొత్తపట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీకి శ్రీకారం చుట్టింది. రీసర్వే పూర్తయిన గ్రామాలలోఈ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తహసీల్దార్ ఈశ్వరమ్మ అన్నారు. అందులో భాగంగానే శెట్టూరు మండల కేంద్రంలోనే మంగళవారం క్రొత్తపట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం ఈ గ్రామానికి సంభందించి706రాజ ముద్ర కలిగిన పాసుపుస్తకాలు ప్రభుత్వం నుంచి వచ్చాయని తహసీల్దార్ ఈశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. జగన్ బొమ్మతోఉన్న పాసుపుస్తకాల స్థానంలో రాజముద్ర తో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడంతో రైతులు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారని గత ప్రభుత్వంలో నాటి సీయం ఫోటోతోభూమి హక్కు పత్రాలను పంపిణీ చేయడం పై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని రీసర్వేలోని తప్పులను సరిదిద్ది కొత్తపాసు పుస్తకాలను ఇస్తామని మాట ఇచ్చిన కూటమి ప్రభుత్వం నేడు అమలు పరచిందన్నారు.అనంతరం తహసీల్దార్ చేతుల మీదుగా పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఏఐ కోర్సు తరగతులు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దృశ్యం

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కృత్రిమ మేధస్సు సర్టిఫికెట్ కోర్సు తరగతులు మంగళవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ప్రయోజిత కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య హాజరై సాంకేతికతను తెలుసుకోవడానికి వినియోగించే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. పీఎం ఉషా కోఆర్డినేటర్ మాట్లాడుతూ సాంకేతిక వల్ల రానున్న రోజుల్లో పలుమార్పులు చోటు చేసుకుంటాయన్నారు. ఎంతో శ్రద్ధతో ఏఐ తరగతులకు హాజరైన విద్యార్థులను ప్రిన్సిపల్ హర్షలత అభినందించారు. అనంతరం శిక్షణ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్ సూర్య నాగిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీధర్, జెకెసి కోఆర్డినేటర్ కవిత, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు జయమ్మ, తిమ్మరాజు ,జెకెసి మెంటర్ అనిల్ , కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

నాలుగు లక్షల ప్రమాద భీమా అందజేత

గుమ్మఘట్ట జనవరి 06 ప్రభాతవార్త

చెక్కును అందజేస్తున్న విప్ కాలవ శ్రీనివాసులు మండల కన్వీనర్ కాలువ సన్నన్న టిడిపి నాయకులు

మండలంలోని గలగల గ్రామానికి చెందిన రోడ్డు ప్రమాదంలో మరణించిన చాకలి వీరేశ్ కుటుంబానికి 4లక్షల రూపాయలు ప్రమాద బీమా చెక్కు ను మంగళవారం పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పీఎం జీవన జ్యోతి యోజన ద్వారా నామిని గీతమ్మ ఖాతాలో రెండు లక్షలు జమ కాగా మరో రెండులక్షల చెక్కును నామినిగీతమ్మకు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు,యువనేత భరత్ చేతులమీదుగా అందించారు ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న, బెలోడు సంజీవ, పైదొడ్డి రాజు,బంజాబయ్య, లోకేష్, లక్ష్మన్న, ఇతర నాయకులు పాల్గొన్నారు.

భూ భద్రత కోసమే రీ సర్వే ప్రారంభం

హాజరైన టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, తాసిల్దార్ మారుతి

గోరంట్ల జనవరి 6 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న తాసిల్దార్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు యస్.సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండలం వానవోలు రెవెన్యూ గ్రామంలో రీసర్వే బుధవారం నుంచి ప్రారంభ మవుతుందని తాసిల్దార్ మారుతి, టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం వానవోలు గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభ ద్వారా .. తెలియచేసిన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మరియు గోరంట్ల మండల తహసీల్దార్ మారుతీ, జిల్లాఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్,సింగల్ విండో ప్రసిడెంట్ పాయల రమణ. మాజీ సర్పంచ్ ఆంజనేయులు, జనసేన మండల అధ్యక్షులు సంతోస్ .కూటమి నాయకులు . మరియు పార్టీ శ్రేణులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అమిలినేని చొరవతో.. మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాం

అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 6, ప్రభాతవార్త

వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్, అధికారులు

ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు చొరవతో కళ్యాణదుర్గం మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మెన్ తలారి గౌతమి సోమశేఖర్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణతో కలిసి మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలోని 12వ వార్డులో మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా, వీధి దీపాలు ఏర్పాటు వంటి మౌలిక వసతులపై ప్రజల నుంచి వినతులు వచ్చినట్లు మున్సిపాలిటీ అధికారులు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్ మాట్లాడుతూ వార్డులో గుర్తించిన సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వసతులను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కిష్టప్ప, పార్టీ వార్డు అధ్యక్షులు నరసింహరాజు ,ఉపాధ్యక్షుడు శ్రీనివాసు, నాగమణి, 18వవార్డు అధ్యక్షుడు రాజన్న ,జనసేన నాయకులు రాజు, బిజెపి మహిళ మోర్చ సభ్యురాలు అరుణ, మారుతి నాగలక్ష్మి ,అనిల్, డీలర్లు రాము, వంశీ ,ఆనంద్, రమేష్, ఆఫీద్ ,ప్రియా తో పాటు మున్సిపల్ అధికారులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య...

కొత్తచెరువు జనవరి 6 ప్రభాతవార్త

మృతుడు మిద్దెల పెద్దన్న ఫైల్ ఫోటో

కొత్తచెరువు గ్రామంలో వడ్డెర కాలనీలో నివాసముంటున్న మిద్దెల పెద్దన్న (54)తండ్రి మిద్దెల ఆంజనేయులు మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది పోలీసులు స్థానికులు అందించిన వివరాలు మేరకు రైతు తనకున్న మూడు ఎకరాల పొలం తో పాటు మరికొంత వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుని జీవనం సాగించేవారు అయితే సాగుచేసిన పంట లకు పెట్టుబడి ఎక్కువ కావడం పంట దిగుబడి రాకపోవడంతో దాదాపు 15 లక్షల వరకు అప్పులు చేసి వాటిని తీర్చలేక తీవ్ర ఆవేదనకు గురై మంగళవారం సాయంత్రం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు మృతుడు భార్య చిన్న కృష్ణమ్మ పోలీస్ స్టేషన్లో సీఐ జిఎం శంకర్ కి ఫిర్యాదు చేశారు ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అనంతరం మృతదేహాన్ని పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి పంచనామ కొరకు తరలించడం జరిగింది మృతి చెందిన రైతుకు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు కుమార్తెలకు అందరికీ పెళ్లిళ్లు చేశారు కుమారునికి పెళ్లి చేయలేక పంట పెట్టుబడికి చేసిన అప్పులు తీర్చలేక మానసికంగా కృంగిపోయి తీవ్ర ఆవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నారు ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న ఆయన మరణించడంతో కుటుంబం కన్నీటి పర్యంతమయ్యారు.

తుంకూరులో గవిమఠం సహాయ కమిషనర్, సిబ్బందిని అడ్డుకున్న షాపుల లీజుదారులు ..!

షాపుల బాడుగల వసూళ్లకు నోటీసులు ఇచ్చేందుకు వెళ్లగా ఘటన

ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త

గవిమఠ సంస్థానం సహాయ కమిషనర్ కె.రాణి సిబ్బందిను అడ్డుకుంటున్న షాపుల లీజుదారుల దృశ్యాలు

షాపుల బాడుగలను వసూలు చేసే క్రమంలో వాటి లీజుదారులకు నోటీసులు జారీ చేయడానికి వెళ్లిన గవిమఠం అధికారులు, సిబ్బందిను లీజుదారులు అడ్డుకున్న ఘటన కర్ణాటక రాష్ట్రం తుంకూరులో మంగళవారం జరిగింది. మఠం అధికారులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే... ఉరవకొండ గవిమఠ సంస్థానం శాఖా మఠమైన ఉరవకొండ గవిమఠ సంస్థానంకు చెందిన తుంకూర్ బ్రాంచ్ మఠం పరిధిలో వ్యాపార సముదాయాలు ఉన్నాయి. అయితే సదరు వ్యాపార సముదాయాల లీజుదారుల నుండి మఠానికి సక్రమంగా లీజు డబ్బులు వసూలు కాకపోవడంతో లక్షల్లో బకాయిలు పేరుకుపోయినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోని గవి మఠం సహాయ కమిషనర్ కె.రాణి సిబ్బందితో కలిసి మంగళవారం తుంకూర్‌కు వెళ్లి లీజుదారులకు నోటీసులు అందించే క్రమంలో వారు అడ్డుకున్నారు. మాకెందుకు నోటీసులు ఇస్తున్నారంటూ వారు సహాయ కమిషనర్ సిబ్బందిని ప్రశ్నించి నోటీసులు తీసుకోలేదని సమాచారం. ఈ విషయమై మఠం సహాయ కమిషనర్ కె.రాణి ఉరవకొండ విలేకరులతో మాట్లాడుతూ లీజుదారులు అడ్డుకున్న ఘటనపై సమగ్ర వివరాలతో ఉన్నతాధికారులకు నివేదిక పంపడం జరిగిందని తెలిపారు.

మైదుగోళంలో పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ

పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

లేపాక్షి, జనవరి 6 ప్రభాతవార్త

లేపాక్షి మండల పరిధిలోని మైదుగోళం గ్రామంలో పెనుకొండ ఆర్డీఓ ఆనంద్‌కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, తహశీల్దార్ సౌజన్యలక్ష్మిలు రైతులకు మంగళవారం పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు భూ సమస్యలను పరిష్కరించుకొని పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందడం జరిగిందన్నారు రాజముద్రతో విడుదలైన పట్టాదారు పాసుపుస్తకాలు అన్ని విధాలుగా రైతులకు ఉపయోగకరంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఎవరైనా పట్టాదారు పాసుపుస్తకాలు పొందనట్లు అయితే సమస్యలు పరిష్కరించుకుని పాస్ పుస్తకాలు పొందవచ్చని తెలిపారు. మొత్తం 268 పాసుపుస్తకాలు వచ్చాయని అందులో 170 పంపిణీ చేసినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, మైదుగోళం సర్పంచు రామచంద్రారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, పార్లమెంట్ అధికారి ప్రతినిధి ఆనంద్, క్లస్టర్ ఇన్‌చార్జ్ మారుతిప్రసాద్, యూనిట్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈ.చంద్రప్ప, ఖలీల్, మూర్తి, బూత్ కన్వీనర్ ముబారక్, ఎంఎం నాగరాజు, అంజి తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంకు అందరూ హాజరు కావాలి

డి.హిరెహాళ్ జనవరి 6 ప్రభాతవార్త

మండల సాధారణ సర్వసభ్య సమావేశం కు మండల స్థాయి అధికారులు విధిగా హాజరుకావాలని గైర హాజరైతే జిల్లా కలెక్టర్కు నివేదికుల పంపడం జరుగుతుందని ఎంపీడీవో దాస్‌నాయక్ తెలిపారు.మంగళవారం డి.హిరెహాళ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతు ఈనెల 8న గురువారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని సమావేశం కు మండల స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలని చెప్పారు. సమావేశం కు మూడు రోజులు ముందే ఆయా శాఖల అధికారులు గత మూడు నెలలకు సంబంధించిన ప్రగతి నివేదికలు మూడు రోజులు ముందే మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అప్పగించాలని ఆయన సూచించారు. సమావేశం కు జిల్లా ప్రాదేశిక సభ్యులు, మండల కోఆప్షన్ సభ్యులు, మండల ప్రాదేశిక సభ్యులు, సర్పంచులు హాజరుకావాలని ఆయన తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుండాలి :ఎంపీడీవో

కనేకల్ జనవరి 06 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఎంపీడీవో

కణేకల్ మండల కార్యాలయంలో అధికారులందరు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఎంపీడీవో విజయ సింహారెడ్డి సూచించారు. కణేకల్ మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్యసమావేశం మండల పరిషత్ అధ్యక్షులు వడ్రయ్యా అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈసమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. సమావేశం లో ఎంపీటీసీ సభ్యులుకి గౌరవ వేతనం చాల నెలల నుండి చెల్లించలేదని అడిగారు. కార్యాలయం నందు డిసెంబర్ 2025 వరకు ఆన్‌లైన్లో బిల్లు పెట్టీ ఉన్నామని ఎంపిడిఓ సభ్యులకు తెలియజేశారు. అలాగే వివిధ శాఖల అధికారులతో వారి శాఖ పరమైన నివేదికలు పై చర్చించారు

లైసెన్స్ లేకుండా వైన్‌షాపులు ఎలా నడుపుతారు

- వైసిపి సమన్వయకర్త దీపిక
- ఎమ్మెల్యే బాలకృష్ణ ఎందుకు స్పందించరూ
- సినిమాలకే పరిమితమయ్యాడని విమర్శ

మీడియాతో మాట్లాడుతున్న వైసిపి సమన్వయకర్త దీపిక

చిలమత్తూరు, జనవరి 6 ప్రభాతవార్త

చిలమత్తూరు మండల కేంద్రంలో వైన్‌షాపు నిర్వహిస్తున్న నిర్వాహకులు అదేవిధంగా అనుమతులు లేకుండా 44వ జాతీయ రహదారికి సమీపంలోని కొడికొండ చెక్‌పోస్టులో లైసెన్స్ లేని వైన్‌షాపును ఎలా నిర్వహిస్తారని, నిర్వహిస్తున్న దుకాణాన్ని ఎక్సైజ్‌శాఖ అధికారులు ఎందుకు సీజ్ చేయలేదని

వైన్‌షాప్ ఎదుట ధర్నా చేస్తున్న వైసిపి నాయకులు

హిందూపురం వైసిపి సమన్వయకర్త దీపికావేణురెడ్డి సూటిగా ప్రశ్నించారు. అనుమతి లేని మద్యం దుకాణాన్ని సీజ్ చేయాలని మంగళవారం వైసిపి పార్టీ ఆధ్వర్యంలో దీపిక అధ్యక్షతన స్థానిక నాయకులతో కలిసి వైస్‌షాపు ఎదుట ఆమె ధర్నాకు దిగారు. మరోపక్క కొడికొండ – అమరాపురం రోడ్డుపై లేపాక్షి, హిందూపురం, చిలమత్తూరు నాయకులతో కలిసి దీపిక భర్త వేణురెడ్డి బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ కళ్లెదుటే లైసెన్స్ లేకుండా మద్యం దుకాణాన్ని నిర్వహిస్తున్నా ఎక్సైజ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా కళ్లు మూసుకుని నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ కేవలం సినిమాలకే పరిమితంనకావడం, ఎక్సైజ్ అధికారులు స్పందించకపోవడం మధ్య వ్యత్యాసంపై ఆమె మాట్లాడుతూ ఎవరికి కొమ్ము కాస్తూ అధికారులు పనిచేస్తున్నారో చెప్పాలని వెంటనే ఎక్సైజ్ సిఐ సంఘటనా స్థలానికి వచ్చి దుకాణాన్ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు దుకాణాన్ని సీజ్ చేయాలంటూ తాము న్యాయబద్ధంగా, శాంతియుతంగా మద్యం దుకాణానికి సంబంధించి ఎలాంటి ఆస్తి నష్టం జరగకుండా ప్రజల కోసం రోడ్డు ఎక్కి చట్టబద్ధంగా రాస్తారోకో చేపట్టడం జరిగిందన్నారు. ఆమె వెంట లేపాక్షి, చిలమత్తూరు, హిందూపురం మండలాల మహిళా నాయకురాళ్లు, తదితరులు వున్నారు.

20 మందికిపైగా కేసు నమోదు : అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న మద్యం దుకాణాన్ని సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ 44వ జాతీయ రహదారికి అనుసంధానంగా కొడికొండ – అమరాపురం ఆర్‌అండ్‌బి రోడ్డుపై హిందూపురం వైసిపి శ్రేణులు 3 గంటల పాటు బైటాయించడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రూరల్ సిఐ జనార్ధన్, ఎస్ఐ మునీర్ నచ్చచెప్పే ప్రయత్నం చేసినా వైసిపి నాయకులు మాటవినకపోవడంతో ఆందోళన చేస్తున్న మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డితో పాటు దీపికా భర్త వేణురెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్‌తో పాటు పలువురిని పోలీసులు అరెస్ట్ చేసి చిలమత్తూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మునీర్ మాట్లాడుతూ రోడ్డు దిగ్బంధంతో రాకపోకల విషయంలో వైసిపి నాయకులు చట్టాన్ని అతిక్రమించడంతో నిబంధనల మేరకు 20 మందికిపైగా కేసులు నమోదు చేశామని ఆయన వివరించారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య

సీట్ల కోసం ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో కొట్టుకున్న మహిళలు..!

-ప్రయాణీకులతోపాటు బస్సును పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చిన డ్రైవర్

-కొట్టుకున్న మహిళలను మందలించి పంపించేసిన పోలీసులు

ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త

సీటు కోటు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో కొట్టుకొంటున్న మహిళలు

సీట్ల కోసం మహిళా ప్రయాణీకులు బస్సులో కొట్టుకున్న ఘటన రాయదుర్గం డిపోకు చెందిన ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో మంగళవారం మధ్యాన్నం చోటు చేసుకుంది. రాయదుర్గం నుండి ప్రయాణీకులతో ఉరవకొండకు బయలుదేరిన కణేకల్లు–ఉరవకొండ సర్వీసు ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు గ్రామంవద్దకు రాగానే సీట్ల కోసం పలువురు మహిళలు దుర్భాషలాడుకొంటూ పరస్పరం కొట్టుకున్నారు. బస్సులోని తోటి ప్రయాణీకులతోపాటు డ్రైవర్, కండక్టర్ ఎంతవారించిననూ వారు అలాగేకొట్టుకొంటుండటంతో విసిగిపోయిన బస్సుడ్రైవర్ బస్సును నేరుగా ఉరవకొండ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. దీంతో సీఐమహానంది సిబ్బంది బస్సులో కొట్టుకున్నమహిళలను మందలించారు. బస్సులో ప్రయాణించే సమయంలో ఓర్పుతోపాటు పట్టు విడుపులు ఉండాలని సూచించారు. మహిళలు ఇబ్బందులు పడుకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీంతో కొట్టుకున్న మహిళలు ఇకపై ఎక్కడా గొడవ పడమని ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు క్షమాపణలు చెప్పి వెళ్లిపోయారు. కాగా బస్సులో మహిళలు కొట్టుకున్న ఘటనను కొందరు వీడియో చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా వైరల్‌గా మారింది.

ఎంపీ పార్థ సారథి వారసుడికి పెద్ద ఎత్తున అభినందనల వెల్లువ

సోమందేపల్లి జనవరి 6 ప్రభాతవార్త

ఎంపీ బికె పార్థ తనయుడికి పూలమాలలు వేసిఅభినందనలు తెలుపుతున్న బోర్ గోపాల్

హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి ,వారసుడు సాయి కళ్యాణ్ కు అభిమానులు, నాయకులు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి బొకేలను అందజేస్తూ ,అభినందనలు వెల్లువెత్తాయి మంగళవారం మండల కేంద్రంలోని బాలాజీ నగర్ నివాసులైన మండల ఉప్పర సగర సంగం ఉపాధ్యక్షులు బోర్ గోపాల్ హిందూపురం ఎంపీ బి కే పార్థసారథి తనయుడు సాయి కళ్యాణ్ కు పూలమాలలు వేసి బొకే అందజేసి అభినందనలను తెలియజేశారు సాయికళ్యాణ్ యూకేనుండి ఉన్నత చదువులను పూర్తి చేసుకొని తిరిగి సొంతప్రాంతానికి రావడంతో ఎంపీ పార్థసారథి అభిమానులు తెలుగుదేశం పార్టీనాయకులు,కార్యకర్తలు ,మహిళలు తదితర అభిమానులంతా కర్ణాటక ప్రాంతం బాగేపల్లి సమీపానికి చేరుకొని అక్కడి నుండి సాయికల్యాణ్‌కు పూలమాలలతో బొకేలతో స్వాగతం పలుకుతూ పెద్దఎత్తున బాణాసంచారాలు పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు కర్ణాటక ప్రాంతం నుండి పెనుకొండ వరకు భారీ వాహనాల ర్యాలీతో మా యువ నాయకులు సాయి కళ్యాణ్ అంటూ నినాదాలతో అభినందనలతో పెనుకొండకుచేరుకొని పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయం వద్ద సంబరాలను జరుపుకోవడం జరిగింది తమ యువ నాయకుడు సాయి కళ్యాణ్ అని అభిమానులు నినాదాలు చేశారు తమకు అభినందనలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో బోర్ గోపాల్, గోపాల్ యాదవ్, నల్లగొండ రానిపల్లి శ్రీనివాసులు యాదవ్,రవి, జెసిబి మారుతి, నగేష్, లక్ష్మన్న, శ్రీనివాసులు,తదితర అభిమానులు పెద్ద ఎత్తున ఉన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే స్థాయి నీకు ఎక్కడిది!

టిడిపి యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్

అమరాపురం జనవరి 6 ప్రభాతవార్త

యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్ దృశ్యం

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాకట్టు పెట్టారని మడకశిర నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్ ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ రహస్య ఒప్పందాలతో పనులనుఆపేశారని పేర్కొవడం హాస్యస్పందమన్నారు. రాష్ట్ర సర్వస్వముఖ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చంద్రబాబు పవన్ కళ్యాణ్‌ల నాయకత్వంలో కృషి చేస్తున్న విషయాన్ని వైకాపా నాయకులు గుర్తించాలన్నారు. రాష్ట్రానికి వరదల పరిశ్రమలు వస్తున్నాయని గతంలో ఉన్న పరిశ్రమలే వెనక్కి వెళ్లిన పరిస్థితి వైకాపా ప్రభుత్వంలో నెలకొన్న విషయాన్ని గుర్తు చేశారు. మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల నాయకత్వంలో అభివృద్ధి పనులు వేగవత్నంగా జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మారుమూల కర్ణాటక సరిహద్దున ఉన్న మడకశిర నియోజకవర్గానికి పరిశ్రమలు విరివిగా వస్తున్న విషయం తో పాటు ఎన్నో ఏండ్ల ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక మడకశిరకు రెవిన్యూ సబ్ డివిజన్ కార్యాలయం రావడం ద్వారా ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల వారు కూటమి ప్రభుత్వాన్ని అభినందిస్తున్న విషయాన్ని వైకాపా నాయకులు తెలుసుకోవాలని కోరారు. మడకశిర నియోజకవర్గంలో అన్ని మండలాల్లోఅభివృద్ధికి మారుపేరుగా నిలిచాయని ఈ సందర్భంగా తెలియజేశారు. కూటమి ప్రభుత్వంపై వైకాపా నాయకులు విమర్శించడం మానుకోవాలని హితవుపలికారు.

స్టేట్ ఎస్‌సి కమీషన్ సభ్యురాలిగా రామాంజనమ్మ

లేపాక్షి, జనవరి 6 ప్రభాతవార్త

స్టేట్ ఎస్‌సి కమీషన్ సభ్యురాలు రామాంజనమ్మ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్‌సి కమీషన్ సభ్యురాలిగా మండలానికి చెందిన రామాం

అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ అధ్యాపక సంఘం గోడ క్యాలెండర్‌ల ఆవిష్కరణ

క్యాలెండర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 6 ప్రభాతవార్త

అనంతపూర్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.పద్మశ్రీ మంగళ వారం అ ఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ అధ్యాపక సం ఘం గోడ క్యాలెండర్‌ను అధికా రికంగా ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సహ దేవుడు, డా.జి.రాజశేఖర్, డా.కె. నాగభూషణ, డా.కిరణ్, డా.విష్ణు ప్రకాశ్, ఇతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు అధ్యా పకుల సవ ఎస్యలను రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించి, రాబోయే నెలల్లో వాటి పరిష్కారానికి నిజమైన ప్రయత్నాలు చేస్తామని తెలి పారు. అంతేకాకుండా, అధ్యాపకులలో విలువలు మరియు నైతికతలను పెం పొందించడంలో సంస్థ కట్టుబడి ఉందని, దేశ నిర్మాణానికి అంకితభావం తో పనిచేసేలా అధ్యాపకులను ప్రోత్సహించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

డిఇఓ పదవ తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ

న్యూటౌన్02 : మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న డిఇఓ

అనంతపురం న్యూటౌన్, జనవరి 6 ప్రభాతవార్త

పదవ తరగతిలో మెరుగైన మార్కులు సాధించడానికి ఎస్‌టి యు రాష్ట్ర అకడమిక్ కమిటీ రూ పొందించిన పదవ తరగతి విద్యా ర్థుల కోసం ఎస్ఎస్‌సి స్టడీ మెటీరి యల్‌ను శ్రీకృష్ణదేవరాయ నగరపా లక ఉన్నత పాఠశాలలో సురేష్ ఆర్‌డిటి డిఇ ఇరిగేషన్, జయమ్మ దాతల సహకారంతో ఈరోజు 113 మంది విద్యార్థినీ, విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు చేతుల మీదుగా విడుదల మరియు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నగర అధ్యక్షులు నరసింహులు, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున నాయకులు యుగంధర్, ప్రభాకర్ రమేష్,ఉపాధ్యాయులు కరుణ, నళిని, గ్రేసమ్మ, సునంద, లావణ్య,(పతిమ, సరిత, హైమావతి, పద్మావతి, రజని, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

గౌరవమైన వృత్తిని కొనసాగిస్తూ విలువలను పెంపొందించుకోవాలి

- వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సిఐ శివశంకర్‌నాయక్

వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐ శివశంకర్‌నాయక్.

పామిడి, జనవరి 06 ప్రభాతవార్త

ఫోర్త్ ఎస్టేట్‌గా పిలువబడుతు న్న పాత్రికేయులు ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా సమాజాభి వృద్ధికి కృషి చేస్తూ గౌరవ ప్రద మైన వృత్తిని కొనసా గిస్తూనే విలువలను పెంపొం దించుకోవా లని సిఐ శివశంకర్‌నాయక్ పేర్కొ న్నారు. పామిడి పోలీస్‌స్టేషన్ నం దు మంగళవారం సిఐ శివశంకర్ నాయక్ వార్త నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పత్రికా రంగాన్ని పరి శీలిస్తే ప్రజాస్వామ్యాన్ని అవగతం చేసుకోవచ్చని అనేకమంది భావిస్తుం టారని తెలి పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాత్రికేయుల పాత్ర కీలకం అంటూ విలు వలతో కూడిన విధులను నిర్వర్తిస్తూ పత్రికా రంగానికి ఉన్నటు వంటి కీర్త ప్రతిష్ఠలను ఇనుమడింపజేయాల్సిన అవసరం ఎంతైనావుం దన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతిఒక్కరికీ మంచి జరగాలని సిఐ శివశంకర్‌నాయక్ ఆకాంక్షించారు. వార్త రిపోర్టర్ గద్దల మల్లికార్జున, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నార్పల లో నూతన కమిటీ వేసిన పాత్రికేయులు

సమావేశమైన పాత్రికేయులు

నార్పల జనవరి 06, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక తిక్క స్వామి ఆలయం లో మంగళవారం పాత్రికేయు లు నూతన కమిటీ వేశారు. ఈ నూతన కమిటీ లో పాత్రికేయు ల అధ్యక్షుని గా సీనియర్ పాత్రి కేయులు వెంకటరాముని ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటరాముడు మాట్లాడుతూ పాత్రికే యుల వృత్తిలో సుదీర్ఘ కాలం ప్రజా సమస్యల పై వార్తలు రాశామన్నారు. అవినీతికి పాల్పడ్డ అధికారులపై అనేక వార్తలు రాసి, విధుల నుంచి సస్పెండ్ చేయించామన్నారు. అదేవిధంగా కమిటీ కోసం ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు. కమిటీ సలహాదారుడు గా పప్పూరు శంకర ఆంజనేయులు, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శి బూసి దిలిప్, కోశాధికారి మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, నూతన పాత్రికేయుల కమిటీ సభ్యులు కె. ప్రభుదాస్, డి.జమీర్, షేక్ దాదా వాలి, టి.చంద్ర, సి రామకృష్ణ, వి.వెంకటేష్, వై గణేష్ లు ఎంపికయ్యారన్నారు.

జేసీ చేత జన విజ్ఞాన వేదిక డైరీ ఆవిష్కరణ

జనవిజ్ఞానక వేదిక డైరీని ఆవిష్కరిస్తున్న జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ శర్మ

అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో

2026 సంవత్సరానికి సంబంధి ంచిన జన విజ్ఞాన వేదిక డైరీని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ చేతుల మీదుగా విడుదల చేసి నట్లు జెవివి జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు కె.పి.చిత్తప్ప కె.వీరరా జు తెలియజేశారు. మంగళవారం కలెక్టరేట్‌లో జెసిని కలిసి జిల్లాలో శాస్త్రీయ దృక్పథంను పెంపొందించే లక్ష్యంతో జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని ఆయనకు తెలిపినట్లు వారు తెలిపారు. ప్రతి సంవత్సరం జెవివి ఆధ్వర్యంలో డైరీని ముద్రించి రాష్ట్రవ్యా ప్తంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయనకు తెలియజేశారు. నూతన సంవత్సరం డైరీలో సైన్స్‌కు సంబంధించిన అంశాలతో పాటు శాస్త్రవేత్తల జయంతి, వర్ధంతిని ముద్రించడం చాలా బాగుందని, అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా ఉందని జేసీ అభినందిం చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకె భాస్కర్, మాజీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.వెంకట్రామిరెడ్డి కె.లక్ష్మినారాయణ నగర, అధ్యక్ష, కార్యదర్శులు కె.ప్రసాద్ రెడ్డి ఎస్.తిరుపాల్‌తో పాటు జిల్లా నాయకులు ఎస్.లక్ష్మినారాయణ, ఎ.ప్రసాద్, మాన్తేష్ తదితరులు పాల్గొన్నారు.

.కోటంకలో గుంటికింద సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు

గుంటికింద శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దర్శనం.

గార్లదిన్నె, జనవరి 06,ప్రభాతవార్త :

గార్లదిన్నె మండలంలోని కోటంక గ్రామంలో వెలసిన గుంటికింద శ్రీ సుబ్రహ్మ ణ్యస్వామి దేవాల యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేసి పుష్పాల అలంకరణలో భక్తు లకు దర్శనమిచ్చారు. పరిసర గ్రా మాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తర లివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు...

దేశానికి మార్గదర్శకులు ప్రధానమంత్రి నరేంద్రమోదీ

- బిజేపి ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దండుగల మనోజ్‌కుమార్

నియామక ఉత్తర్వులను అందుకుంటున్న దండుగల మనోజ్‌కుమార్.

పామిడి, జనవరి 06 ప్రభాతవార్త

దేశాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ప్రజాసంక్షేమం దేశాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారని భారతీయ జనతా పార్టీ ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు దండుగల మనోజ్‌కుమార్ పేర్కొన్నాం ర. బిజేపి ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా పామిడి పట్టణానికి చెందిన దండుగల మనోజ్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈమేరకు ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు లాలెప్ప నాగేంద్ర అందించిన తన నియామక ఉత్తర్వులను దండు గల మనోజ్‌కుమార్ మంగళవారం పత్రికలకు విడుదల చేశారు. భారతీయ జనతా పార్టీలో క్రీయాశీలక సభ్యులైన దండుగల మనోజ్‌కుమార్ పార్టీ పట్ల చూపించిన అంకితభావం సేవాభావం నాయకత్వ లక్షణాలను పరిగణలోకి తీసుకుని ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక చేశామని ఆయన పార్టీ సిద్దాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి మరింత బలోపేతం చేయటంలో విశ్వాసం నిబద్ధతతో ముందుకెళ్తారన్న నమ్మకం మాకుందని జిల్లా అధ్యక్షులు లాలెప్ప నాగేంద్ర తెలిపారు. ఓబిసి జిల్లా ఉపాధ్యలుగా ఎన్నికైన దండుగల మనోజ కుమార్ మాట్లాడుతూ అటు కేంద్రం ఇటు రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభు త్వాలు ప్రజల ఆకాంక్ష ల కు అనుగుణంగా సంక్షేమ పథ కాలను అమలు చేస్తూ అద్భు తమైన పాలనను అందిస్తున్నా యన్నారు. ప్రపంచ దేశాలు కీర్తించేలా భారతదేశాన్ని అభివృ ద్ధిలో అగ్రగామిగా నిలుపు తున్న ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సాధిస్తున్న ప్రగతిని ప్రజ లకు వివరిస్తూనే పార్టీని మరింత బలోపేతం చేస్తామంటూ నన్ను ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక చేసిన జిల్లా అధ్యక్షులు లాలెప్పనాగేంద్ర అందుకు సహ కరించిన నాయకులందరికీ కృత జ్ఞతలు తెలియజేస్తున్నట్లు దం డుగల మనోజ్‌కుమార్ వెల్లడించారు.

రేపు మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ఎమ్మెల్యేని ఆహ్వానించిన చైర్మన్ బల్లా పల్లవి

ఎమ్మెల్యేని ఆహ్వానిస్తున్న మార్కెట్ యార్డ్ నూతన కమిటీ సభ్యులు

అనంతపురం జనవరి 6 ప్రభాతవార్త

అనంతపురం మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి భారీ ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నెల 8న జరగనున్న ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యేను నూతన కమిటీ సభ్యులు మంగళవారం కలిశారు. చైర్మన్ బల్లా పల్లవి, వైస్ చైర్మన్ అర్షదుల్లాతో పాటు, మార్కెట్ ఉన్నతాధికారి రాఘవేంద్ర, ఇతర కమిటీ సభ్యులు ఆయన్ని ప్రత్యేకంగా ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానించారు. ముందస్తుగా నూతన కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం మార్కెట్ యార్డును రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచిం చారు. రైతులకు మార్కెట్ యార్డులో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు వారికి సూచించారు.

పాస్టర్లకు గౌరవేతన బకాయిల విడుదలపై హర్షం

సీఎంకు కృతజ్ఞతలు తెలిపి నటీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న పాస్టర్లు

అనంతపురం జనవరి 6 ప్రభాతవార్త

పాస్టర్లకు గౌరవ వేతన బకాయిలను విడుదల చేయడం పట్ల ముఖ్యమం త్రిని టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు, పలు వురు పాస్టర్లు మంగళవారం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈటే స్వామి దాసు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ముందు రోజే పాస్టర్స్ కు గౌరవ వేతనం ఒక్కొక్కరికి రూ.60 వేలు అకౌంట్లలో జమ చేయడం చాలా సంతోషకరమన్నారు పేదల సంక్షేమమే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వము పనిచేస్తుందని ఆయన అన్నారు. 2024 డిసెంబర్ నుండి 2025 నవంబర్ మధ్య రాష్ట్రవ్యాప్తంగా 8427 పాస్టర్స్ కు రావలసిన 12 నెలల గౌరవ వేతనము రూ. 52 కోట్ల 40 లక్షలు నిధులు విడుదల చేసినందులకు సీఎం చంద్రబాబు కు పాస్టర్స్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఏడాదిగా పెండింగ్ లో గౌరవ వేతనం ప్రభుత్వం విడుదల చేయగా ఒక్కొక్క పాస్టర్ కు 60 వేలు వారి అకౌంట్‌లో పడ్డాయని ఈటె స్వామిదాసు తెలిపారు. క్రిస్మస్ పండుగ ముందర గౌరవ వేతనం పడినందుకు పాస్టర్స్ రెట్టింపు ఉత్సహం తో క్రిస్మస్ పండుగ చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిషప్ కె జె వి ప్రసాద రావు, బిషప్ పొన్నామటి బాబ్జి, నూజివీడు డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ చేర్మెన్ కె టి ప్రభాకర్ రావు, పాస్టర్ ప్రేమ్ చందు పాల్గొన్నారు.

ట్రంప్ చక్రాధిపత్యానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలు ఏకమవ్వాలి

- వెనెజులా అధ్యక్షుడి అరెస్టును ఖండిస్తూ అనంతపురంలో సిపిఐ నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నాయకులు

అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచంపై చక్రాధిపత్యం స్థాపించాలనే ధోరణి ఆయన రాజకీయ అవివేకానికి స్పష్టమైన నిదర్శనమని, ఈ తరహా గుత్తాధిపత్యాన్ని ఇకపై సాగనివ్వకుండా ప్రపంచ దేశాలు సమైక్యంగా ఎదుర్కోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పిలుపునిచ్చారు.వెనెజులా దేశ అధ్యక్షుడు, ఆయన భార్యను అరెస్టు చేసి భయభ్రాంతులకు గురిచేయడాన్ని నిరసిస్తూ మంగళవారం అనంతపురం నగరంలో క్లాక్ టవర్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ, ఒక స్వతంత్ర దేశ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకోవడం అంతర్జాతీయ న్యాయసూత్రాలకు పూర్తిగా విరుద్ధమని విమర్శించారు. వెనెజులాలో ఉన్న అపారమైన చమురు వనరులను కైవసం చేసుకోవాలనే దురుద్దేశంతోనే అక్కడ రాజకీయ అస్థిరత సృష్టించేందుకు ట్రంప్ కుట్ర పన్నుతున్నారని ఆరోపిం చారు. చమురు నిల్వలే లక్ష్యంగా చేసుకుని అక్కడి అధ్యక్షుడిని పదవీ చ్యుతుడిని చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. 2003లో ఇరాక్‌లో సద్దాం హుస్సేన్‌ను ఉరి తీయడంలో కూడా అమెరికాకు ప్రత్యక్ష పాత్ర ఉందని గుర్తుచేశారు. అప్పట్లోనూ సామూహిక విధ్వంసక ఆయుధాలు ఉన్నాయనే తప్పుడు ఆరోపణలతో యుద్ధాన్ని మోపి, దేశాన్ని విధ్వంసం చేసిన చరిత్ర ఉందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 750 సైనిక స్థావరాలు ఏర్పాటు చేసి అనేక దేశాలపై యుద్ధభయం సృష్టి స్తున్న అమెరికా విధానాలను జగదీష్ తీవ్రంగా ఖండించారు. భారత్‌పైనా బెదిరింపు ధోరణితో ట్రంప్ వ్యవహరిస్తూ, రష్యాతో సంబంధాలు కొనసాగించవద్దని హెచ్చరికలు చేయడం గుత్తాధిపత్య రాజకీ యాలకు నిదర్శనమని అన్నారు. రష్యాతో భారత్‌కు ఉన్న స్నేహ బంధాలు ఈనాటివి కాదని, గతంలో భారత్‌కు ఆహార దాన్యా లు సరఫరా చేసి ఆదుకోవడం జరిగిందని, దశాబ్దాలుగా పరస్పర సహకారంతో కొనసాగుతు న్నాయ ని గుర్తుచేశారు. అమెరికా తన పెత్తనాన్ని కొనసాగిస్తే ప్రపంచ దేశాలు ఏకమై ఎదురు నిలబడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఒక దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే అమెరికా వైఖరిని అడ్డుకునేందుకు ఐక్యరాజ్యసమితి వేదికగా ప్రపంచ దేశాలు చర్చించి కఠిన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ ట్రంప్ దుర్మార్గమైన చర్యలు చేపట్టినందుకే న్యూయార్క్‌లో ట్రంప్‌కు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పారని ఇప్పటికైనా ట్రంప్ మారక పోతే అమెరికా ప్రజల నుండి వ్యతిరేకతను చవిచూడాల్సి వస్తుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, బి.రమణయ్య, శ్రీశైలం రాజేష్ గౌడ్, మేకల రమేష్, నగర సహాయ కార్య దర్శి వి.కృష్ణుడు, అలిపిరా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గార్లదిన్నెలో వార్త క్యాలెండర్ ఆవిష్కరణ..

వార్త క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

గార్లదిన్నె, జనవరి 06,ప్రభాతవార్త:

గార్లదిన్నె మండల పరిషత్ కార్యాలయంలో వార్త క్యాలెండరును గార్లదిన్నె ఎంపిడిఓ ఏం. గోపాల్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ గోపాల్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమా లు, సామాజిక అంశాలపై సరైన సమాచారం చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. వార్త క్యాలెండర్ ద్వారా సంవత్సరం పొడ వునా ముఖ్యమైన తేదీలు, సమాచారాన్ని ప్రజలకు సులభంగా చేరవేయ వచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల మండలఅధికారి ఉషారాణి, ఏఓ శింగనమల మార్కెట్ యార్డు డైరెక్టర్ బీజేపీ రాజా, పం చాయతీ కార్యదర్శిలు ఖాదర్ వలి,శివరంజిని,మంజునాథ్, పాత్రికేయులు పాల్గొని క్యాలెండర్ ప్రత్యేకతను ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాచార అవగాహన పెంపొందించడంలో దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు...

బంగారు పథకాన్ని అందుకుంటున్న టి భవేష్

అనంతపురం సప్తగిరి సర్కిల్ జనవరి 6 ప్రభాతవార్త :

9 సంవత్సరాల వయసులోనే జాతీయస్థాయికి అర్హత: స్థానిక సాయి నగర్ కి చెందిన 9 సంవత్సరాల బాలుడు గి భవేశ్ ఈనెల 4 మరియు 5 వ తేదీలలో శ్రీకాకుళం లో జరిగిన రాష్ట్రస్థాయి 39 వ సబ్ జూనియర్ తైక్వాండో ఛాంపియన్షిప్: 202526 పోటీల్లో అండర్11 విభాగము నందు బంగారు పథకాన్ని సాధించడం జరిగింది దీంతో ఈ బాలుడు నేరుగా ఈ నెల 13 నుండి 15 వరకు ఢిల్లీ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాడు గత నాలుగు సంవత్సరాల నుండి మనీంద్ర మాస్టర్ ఆధ్వ ర్యంలో ఎంబి తైక్వాండో అకాడమీ నందు శిక్షణ పొందుతున్నాడు ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో బంగారు పతకాన్ని సాధించడంతోపాటు జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం తో వారి తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తప రుస్తూ కోచ్ కి మరియు రాష్ట్ర తైక్వాండో ఫెడరేషన్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బాలుడు ఏడు సంవత్సరాల వయసులోనే తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (టి ఎఫ్ ఐ) ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారిచే ఎల్లో బెల్ట్ మరియు గ్రీన్ బెల్ట్ తో గుర్తింపు పొందాడు. గత సంవత్సరంలో ప్రకాశం మరియు బాపట్ల జిల్లాలలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో కూడా వివిధ రకాల పథకాలతో మెరిశాడు. త్వరలో ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో కూడా మన జిల్లా మరియు రాష్ట్ర ప్రాతినిధ్యాన్ని సగర్వంగా నిలుపుతాడని తల్లిదండ్రులు ధీమా వ్యక్తం చేశారు.

పరిటాల కుటుంబానికి ఎదురుదెబ్బ.

చెన్నేకొత్తపల్లి మండలం ముష్టికోవెలలో టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంఎల్ఎ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సిపిలో చేరిక. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మీద పెద్ద ఎత్తున వ్యతిరేకత ఉందన్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

అనంతపురం రూరల్, జనవరి 06 ప్రభాతవార్త:

18 నెలలు కూడా నిండకనే రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల కుటుంబానికి రాజకీయంగా ఎదురుదెబ్బ తగిలింది. చెన్నేకొత్తపల్లి మండలం ముష్టికోవెల పంచాయతీ టీడీపీ నాయకులు పరిటాల కుటుంబానికి షాక్ ఇచ్చారు. 20 కుటుంబాలు మంగళవారం రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజ కవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సిపిలో చేరారు. అనంతపురం నగరంలోని క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారందరికీ పార్టీ కండవాలు కప్పిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సాదారంగా ఆహ్వానించారు. టీడీపీ సీనియర్ నాయకులు నాగేపల్లి శంకరప్ప, నాగేపల్లి సత్యనారాయణ, బూడిద అక్కులప్ప, బూడిద నాగం ాజు, తలారి రంగప్ప, తలారి ఆంజనేయులు, తలారి మురళి, కోడిపల్లి ఈశ్వరప్ప, కట్టుబడి ఆంజనేయులు, పాతపాళ్యం అక్కులప్ప, నీళ్ల చిరంజీవి, కమ్మర శ్రీరాములు, కమ్మర అంజి, దాసరి కదిరప్ప, పల్లెన్న, కురబ బోసే రామాంజి, తలారి సంజీవ, దళవాయిపల్లి చిరంజీవి, మేకల పోతన్న ఉన్నా రు. ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదే శం పార్టీ ఇంకా మూడేళ్లు అధికారంలో ఉంటున్నాకూడా కార్యకర్తలు ఆ పార్టీని వీడుతున్నారు. ఎన్నికల ముందు వారికి ఏదైతే భరోసా కల్పించారో దాన్ని నిలబెట్టుకోవడంలో ఆ పార్టీ, పరిటాల సునీత విఫలమైంది. అధికారం కేవ లం కొందరికీ చుట్టంగా మారింది. అక్రమ సంపాదనకు ఉపయో గించుకు ంటున్నారు తప్ప సామాన్య ప్రజలకు, టిడిపి కార్యకర్తలకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. 30 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో ఉంటున్నవారు ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. పార్టీలోకి వచ్చిన వారికి తప్పనిసరిగా ఆగ్రతాంబూలం ఉంటుంది. వైఎస్సార్‌సిపిని మరింత బలోపే తం చేయాలన్నారు. వీరందరినీతొలితిరుబాటుదారులుగా మేము గుర్తిస్తు న్నాం. వారిని సవినయంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం. నా నుంచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వరకు వీరికి గుర్తింపు ఉంటుంది. ఇదే ఒరవడితో రానన్న రోజుల్లో పార్టీని మరింత పటిష్టం చేసుకుని జగనన్నను సీఎంను చేసేందుకు కంకణబద్ధులై ఉంటామన్నారు.ఒక్క రాప్తాడు నియోజకవర్గం, అనంతపురం జిల్లానే కాదు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఏమో అనుకుని గెలిపిస్తే ఈరోజు మాచేతుల్లో ఏమీలేదు. హామీలు ఇచ్చిన పథకాలు రాకప్రజల్లోతిరగలేకపోతున్నారు.శాంతిభద్రత సమస్యలు నెల కొన్నాయి. రామగిరి మండలంలో కురుబ మజ్జిగ లింగమ య్యను దారు ణం గా హత్య చేశారు. రాప్తాడులో నారాయణరెడ్డి, సావిత్రమ్మ దంపతులను హత్య చేశారు. అనేక సందర్భాల్లో ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమ వుతోందన్నారు.సీఎం చంద్రబాబు అమరావతి కోసం తీసుకొచ్చిన 3 లక్షల కోట్లు అక్కడే ఖర్చు చేసే ప్రయత్నం చేస్తున్నారు. తక్కిన 12 జిల్లాల్లోనూ అభివృద్ధి ముచ్చుకైనా కనిపించలేదు. దీనిపై అన్ని వర్గాల ప్రజల్లోనూ తీవ్రఅసంతృప్తినెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా కార్య దర్శి నీరుగంటి నారాయణ రెడ్డి, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

సిద్ధాంతం కోసం నడిచిన ఉద్యమ జీవితం -

జాతీయ స్థాయిలో ఎదిగిన కార్మిక నాయకుడు - సోమగుట్ట నాగేంద్ర కుమార్ - సీఐటీయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఏకగ్రీవ ఎన్నిక

సోమగుట్ట నాగేంద్ర కుమార్

అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో

విద్యార్థి ఉద్యమ నాయకునిగా ప్రారం భమై..కట్టుబడిన సిద్ధాంతాల కోసం ఉద్యమిస్తూ సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ప్రస్తుతం జాతీయ స్థాయికి ఎదిగిన యువ నాయకుడు సోమగట్ట నాగేంద్ర కుమార్. విశాఖపట్నంలో గత సంవత్సరం డిసెంబర్ 31 నుంచి జనవరి 4, 2026 వరకు నిర్వహించిన 18వ అఖిల భారత సీఐటియు మహా సభల్లో సోమఘట్ట నాగేంద్ర కుమార్‌ను సిఐటియు జాతీయ కౌన్సిల్ సభ్య నిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా మంగళవారం ఆయన పలు విషయాలను ప్రభాత వార్తతో పంచుకున్నారు. ఇది గౌరవ పదవి కాదు. కార్మికులు, శ్రామిక ప్రజలు నాకు అప్పగించిన బాధ్యత. వారి గొంతుకగా, వారి హక్కుల సాధన కోసం మరింత దృఢంగా పోరాడతాను ఈ సందర్భంగా తెలియజేశారు. మార ుమూల గ్రామం నుంచి ఉద్యమ జీవితం ప్రారంభించి, ఉమ్మడి అనంతపురం జిల్లా పోరాట భూమిలో సిద్ధాంతపరమైన నిబద్ధతతో ఎదిగిన ఒక సంపూర్ణ ఉద్యమ నాయకుడికి జాతీయ స్థాయిలో లభించిన గుర్తింపుగా ఈ ఎన్నిక నిలుస్తుంది. విద్యార్థి ఉ

04ATP06_04ATP06.qxd 06-01-2026 PM 10:40 Page 1

ఈనెలలోనే పేరూరు ప్రాజెక్టు పనులు ప్రారంభించబోతున్నాం

- భూములిచ్చిన రైతులకు త్వరలోనే పరిహారం - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అదనపు గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, జనవరి 6 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గ ప్రజలు, రైతుల చిరకాల స్వప్నమైన పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ఈ నెలలోనే ప్రారంభిస్తున్నట్టు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు మండలం గంగులకుంటలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ అధికారుల సమక్షంలో రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. అంతకుముందు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.13.05లక్షల సర్వశిక్ష అభియాన్ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదిని ఎంఈఓ, మండల అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాజీ అంగన్వాడీ టీచర్ సరోజమ్మ 50 మంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను ఎమ్మె ల్యే చేతులమీ దుగా పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే పరిటా ల సునీత మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో అస్త వ్యస్తం చేశారన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, హద్దు రాళ్లపై తన బొమ్మ లు వేసుకునేందుకు చూపిన శ్రద్ధ.. భూ సమస్యల పరిష్కారంపై చూడలేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ నిషేధిత భూముల జాబితా (22ఎ)లో నుండి ఐదు కేటగిరీల భూములను తొలగించి రైతులకు కూటమి ప్రభుత్వం మేలు చేస్తోందన్నారు. వారసత్వ ఆస్తులను రూ.100కే రిజిస్ట్రేషన్ చేయించి రైతులకు మేలు చేస్తోందన్నారు. ఈ నెల లోనే పేరూరు ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తా మన్నారు. అదే విధంగా భూము లిచ్చిన రైతులకు పరిహారం కూడా త్వరలో ఇస్తున్నట్టు ఎమ్మెల్యే పరిటాల సునీత చెప్పారు. రాప్తాడు మండల కేంద్రంలో అన్న క్యాంటీన్ దాదాపు పూర్తయిందని వచ్చే సంక్రాంతికి దీనిని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంత సుస్థిర వ్యవసాయ వేదిక

- జనవరి 8 నుండి 10 వరకు అనంతపురంలో మిల్లెట్ మేళా-2026 - ప్రకృతి వ్యవసాయం, ఆహార ఉత్పత్తి, మార్కెటింగ్, స్థానిక వినియోగంపై దృష్టి సారిస్తోంది - - ఎవిఎస్ఎస్ కన్వీనర్, యాక్సియన్ ఫ్రాటర్నా ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి.మల్లారెడ్డి

మాట్లాడుతున్న ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి.మల్లారెడ్డి

కార్యక్రమానికి హాజరైన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో

ప్రకృతి వ్యవసాయం, ఆహార ఉత్పత్తి, మార్కెటింగ్, స్థానిక వినియోగంపై దృష్టి సారించి, మిల్లెట్ మేళా మూడవ సంచిక జనవరి 8 నుండి 10వ తేదీ వరకు అనంతపురంలో నిర్వహించబడుతుందని ఎవిఎస్ఎస్ కన్వీనర్, యాక్సియన్ ఫ్రాటర్నా ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి.మల్లారెడ్డి తెలియ జేశారు. గత రెండు సంవత్సరాలుగా మిల్లెట్ మేళాను నిర్వహిస్తున్న అనంత సుస్థిర వ్యవసాయ వేదిక బ్యానర్‌పై ఉన్న 18 స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మిల్లెట్ మేళా– 2026 పోలీస్ కళ్యాణమండపంలో జరుగుతుందని, వందలాది మంది రైతులు, సహజ వ్యవసాయ పద్ధతులు పాటించేవారు ఇతరులను ప్రోత్సహిం చడానికి హాజర వుతారని తెలిపారు. వాతావరణ మార్పుల పరిస్థితుల దృష్ట్యా, రైతులను ప్రకృతి/సేంద్రీయ వ్యవసాయం చేపట్టడానికి, ఇతర ఆహార పంటలతో పాటు చిరుధాన్యాలను పండించడానికి ప్రోత్సహించడం తప్పని సరి అని అన్నారు. రైతు సమాజంలో, సాధారణ ప్రజలలో ఈ విషయాలపై అవగాహన కల్పించడానికి, స్వచ్ఛంద సంస్థలు, 30 స్టాళ్లను ఏర్పాటు చేసి, మహిళా రైతులు తమ అనుభవాలను పంచుకునే సమావేశా లను నిర్వహిం చడం ద్వారా ఈ అన్ని అంశాలపై విస్తృతంగా చర్చించాలని కోరుకుం టున్నా యన్నారు. ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ, ఆం ధ్రప్రదేశ్ కార్యకలాపాల అధిపతి భక్తర్ వలి మాట్లాడుతూ.. సజల్ కులకర్ణి వంటి నిపుణులు పశువులు, చిన్న నెమరు వేసే జంతువుల పాత్ర గురించి కూడా చర్చిస్తారని అన్నారు. చిరుధాన్యాలతో తయారు చేసిన వివిధ వంట కాల ప్రదర్శనలు మరియు రైతులకు అవగా హన కల్పించడానికి ఇతర ప్రద ర్శన స్టాళ్లు ఉంటాయని తినీనిది దివీవీ జె.మురళి కృష్ణ తెలిపారు. రెడ్స్ సంస్థ వ్యవస్థాపకురాలు సి.భానుజ మాట్లా డుతూ.. ఈ సంవత్సరం అంతర్జాతీ యంగా మహిళా రైతులపై దృష్టి సారి ంచారని, అందువల్ల రాయలసీమ ప్రాంతానికి చెందిన అటువంటి రైతుల అనుభవాలు ప్రతి రోజూ మేళా వేదికను సందర్శించే సుమారు 1,000 మంది రైతులకు ఉపయోగపడతాయని అన్నారు. మాట్లాడిన వారిలో రిడ్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.క్రిస్టప్పా కూడా ఉన్నారు. మూడు రోజుల పాటు సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆయన సూచించారు.

కూటమి ప్రభుత్వం అభివృద్ధికి ఆకర్షితులై వైసీపీని వీడి టిడిపిలో చేరిక

టీడీపీ కండువా కప్పి ఆహ్వానించిన ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి

క్రమక్రమంగా మడకశిరలో ఖాళీ అవుతున్న ప్రతిపక్ష పార్టీలు

టిడిపిలో చేరిన వారికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు

మడకశిర టౌన్ జనవరి 6 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అంచెలంచెలుగా ఖాళీ అవుతోంది. వైసీపీ అధినేత, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో మడకశిర నియోజకవర్గానికి ఏమీ చేయలేదని కూటమి పాలనలో మడకశిర ఎమ్మెల్యేగా ఎం.ఎస్.రాజు కేవలం 18నెలల్లోనే మడకశిర రూపురేఖలు మార్చే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని.తాము అభివృద్ధి చేసేవారివైపే నిలబడతామని ఈరోజు మడకశిర మండలంలోని 200 వైసీపీ కుటుంబాలు చెప్పకనే చెప్పాయి. మడకశిర మండలం, మనూరు గ్రామ పంచాయతీ, వైజీపీ తండాలోని 200 మంది వైసీపీ కుటుంబాలకు చెందిన వారు తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇకపై ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లఅడుగుజాడల్లోనే తెలుగుదేశంపార్టీ బలోపేతం కోసం కష్టపడతామని ప్రమాణం చేశారు. వీరందరికీ మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు,జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేవలం తెలుగుదేశంపార్టీ మరియు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అని ముఖ్య మంత్రి చంద్రబాబు విజన్ తోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతోందని ఎం.ఎస్.రాజు పార్టీలో కొత్తగా చేరిన వారికి వివరించారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఈ రాష్ట్రాన్ని అప్పులతో నట్టేట ముం చాడని తెలిపారు. ఈ రాష్ట్రన్ని 30ఏళ్ల పాటు అభివృద్ధికి దూ రం చేసేలా రాష్ట్రాన్ని అధోగతి పట్టించిన అంశాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంతో పాటు మడకశిర నియోజకవర్గం కూడా చంద్రబాబు దార్శనికతతో ముం దుకు నడవాలంటే తెలుగుదేశం జెండా మడకశిరలో రెపరెపలాడా లని, దానికి అందరూ సమిష్టి కృషితో పనిచే యాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18నెలల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను మడకశిర నియోజకవర్గ ప్రజలకు మరింత బలంగా చేరవేసి, చైతన్యవంతం చేసేందుకు కష్టపడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వై,జీపీ తండా ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

8 న రైల్వే రోడ్డు నిర్మాణం ప్రారంభం

పని చేతకాకపోతే వెళ్లిపోండి - విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం పై అగ్రహం

సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం జనవరి 6 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీకి ప్రత్యేకంగా విడుదలైన రూ 92.5 కోట్ల అభివృద్ధి పనుల్లో భాగంగా రైల్వే రోడ్డు 70 అడుగుల మేర విస్తరణ రోడ్డు నిర్మాణ పనులు ఈనెల 8న ప్రారంభించాలని నిర్ణయించారు. మంగళ వారం మున్సిపల్ చైర్ పర్సన్ ఛాంబర్ లో 92.50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు గురించి ఏర్పాటు చేసిన సమావేశంలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, బాలాజీ, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ 45 రోజుల కిందట గాంధీ సర్కిల్లో ట్రా న్స్ఫా ర్మర్ షిఫ్ట్ చేయాలని అధికారులకు చెప్పినప్పటికీ ఇంతవరకు పట్టించు కోలేదన్నారు. అదేవిధంగా 15 నెలల కిందట కొటిపి టిడ్కో ఇండ్ల వద్ద సబ్స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే బాలకృష్ణ స్వయంగా భూమి పూజ చేసినప్ప టికీ ఇంతవరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని, దీనికి విద్యుత్ అధికా రుల నిర్లక్ష్యం సహించరానిదన్నారు.

కాంట్రాక్ట్ తీసుకున్న వ్యక్తి వైదొలిగితే మరో వ్యక్తికి కాంట్రాక్ట్ ఇచ్చి పనులు చేయించాలి కదా అని ప్రశ్నించారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధిలో విద్యుత్ శాఖ అధికారులు కలిసి రావాలని నిర్లక్ష్యం చేయవద్దని పనులు చేతకాకపోతే వెళ్లిపోవాలని ఘాటుగా హెచ్చరించారు. ఎమ్మెల్యే చెప్పిన ప్రజా అభివృద్ధి పనులను మీరు పట్టించుకో కపోతే సామాన్య ప్రజలు చెబితే ఏమి స్పందిస్తారని నిలదీశారు. ఈనెల 8 నుంచి రైల్వే రోడ్డు నిర్మాణం పనులు జరగాల్సిందేనని ఇక వాయి దాలు సహించబోమన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఆ సమయంలో చర్య లు తీసుకోవాలని సూచించారు. కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ రైల్వే రోడ్డు నిర్మాణం మొదటి దశలో నంది సర్కిల్ నుంచి పాండురంగ నగర్ రోడ్డు క్రాస్ వరకు జరు గుతా యని, ఈ ప్రక్రియ 25 రోజులు పడుతుందన్నారు. తదు పరి అక్కడి నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు రోడ్డు నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు. రోడ్డు నిర్మాణంలో అడ్డుగా ఉన్న కొందరు ప్రజ ప్రయోజనాల రీత్యా కలిసి రావాలని, ప్రభుత్వం నుంచి వారికి అందాల్సిన పరిహారం వస్తుందని స్పష్టం చేశారు. లేనిచో చట్టప్రకా రం చర్యలు తీసుకొని రోడ్డు వేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎస్.ఈ. మో హన్, విద్యుత్ శాఖ ఇఇ చంద్ర నాయక్, డిప్యూటీ ఈ.ఈ. నాగన్న, ఏఈ లక్ష్మీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గురువారం అనగా 08.01.2026వ తేదీ నుండి రైల్వే పనులు ప్రారం భమవుతాయని, లేపాక్షి నుండి హిందూపురంకి వచ్చే ప్రజలు రహమత్ పురం సర్కిల్ నుండి బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లవలెనని, హిందూపురం నుండి రైల్వే స్టేషన్ కి వెళ్ళేవాళ్ళు బైపాస్ రోడ్డు మీదుగా వెళ్ళేవలెనని పేర్కొ న్నారు. అదేవిధంగా పురంలో క్రొత్త రోడ్లు, క్రొత్త డ్రైనేజ్, లైటింగ్ పనులు శరవేగంగా జరిగి, అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తుందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, మున్సిపల్ ఎమ్.ఈ. దస్తగిరి, డీ. ఈ .ఈ.లు వాణి,లోకేష్, మదన్ కుమార్, ఏ.ఈ.లు జనార్ధన్, రాజేంద్ర, శంకర్ మరియు ఇతర శాఖ వారు పాల్గొన్నారు.

ఆర్టీసీలో పదోన్నతులకోసం పోరాటం

:27 డిమాండ్ల సాధనకై 2 రోజుల నిరసన

తాడిపత్రి డిపోలో ధర్నాలో పాల్గొన్న ఆర్టీసీ కార్మికులు

తాడిపత్రి డిపోలో ఆర్టీసీ కార్మికుల ధర్నా

తాడిపత్రి, జనవరి 6, ప్రభాతవార్తః రాయలసీమ జోన్ వ్యాప్తంగా పలు డిపోల్లో నెలకొన్న 27 డిమాండ్ల సాధనకై ఆర్టీసీ కార్మిక సంఘాలు రెండు రోజుల పాటు నిరసన బాట పట్టాయి. ఇందులో భాగంగా మంగళవారం తాడిపత్రి డిపో ఎదుట నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు కార్మికులు ధర్నా నిర్వహించారు. జోన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మంగళ, బుధ వారాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు అనంతపురం రీజనల్ కార్యదర్శి ప్రతాప్ నారాయణ తెలిపారు. డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌ల పదోన్నతులకు సంబంధించి న్యాయ ప్రక్రియ ద్వారా ఉన్న అడ్డంకులను తొలగించి వెంటనే పదోన్నతులు కల్పించాలని, జోన్ నందు అన్ని గ్యారేజీలలో అసిస్టెంట్ మెకానిక్, డిప్యూటీ మెకానిక్, మెకానిక్ ఆర్డిజాన్స్, లీడింగ్‌హ్యాండ్ పదోన్నతులను వెంటనే చేపట్టాలని, జోన్ పరిధిలో ఉన్న అన్ని కేటగిరీల్లోని ఖాలీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, గ్రేడ్–1 పదోన్న తులు వెంటనే చేపట్టాలనే తదితర 27 డిమాండ్ల సాధన కోసం ఈ పోరాటం చేస్తున్న ట్లు ఆయన వివరించా రు. ఈ కార్యక్రమంలో డిపో అధ్య క్షులు మహేష్, సెక్రటరీ కేజీ ఎన్ బాబు, వర్కింగ్ ప్రెసిడె ంట్ నాగేశ్వరరెడ్డి, ట్రెజరర్ రంగేశ్వరరెడ్డి, గ్యారేజీ సెక్రటరీ రామకృష్ణ, ముఖ్య సలహాదారు ఏషోబ్‌లతో పాటు పలువురు కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

పడకేసిన పశు వైద్యం..!

సకాలంలో వైద్యం అందక మృత్యు కౌగిలిలో మూగజీవాలు - జాడ లేని పశువైద్య సిబ్బంది

సమస్యను వివరిస్తున్న పాడి రైతులు

రైతు శంకర్ నాయుడు,

రైతు రమణారెడ్డి

ధర్మవరం రూరల్ జనవరి 6 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధిక శాతం మంది రైతులు వర్షాధారం కింద వేరుసెనగ పంటలు సాగు చేసి అతివృష్టి.. అనావృష్టి... ప్రభావం వల్ల ప్రతి ఏటా పంటలు దిగుబడి లేక పెట్టిన పెట్టుబడులు దక్కక, రైతన్నలు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ప్రత్యామ్నాయంగా పాడి సంపద వైపు అన్నదాత చూపు మళ్ళింది. ప్రతి ఇంట రెండు నుంచి మూడు వరకు జెర్సీ ఆవులు, గేదెలను కర్ణాటక, ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసి పాల ఉత్పత్తి ద్వారా జీవనోపాధి కొనసాగిస్తున్నారు. వర్షాధారం కింద వేరుశనగ పంటను నమ్ము కోకుండా పాలను విక్రయిస్తూ కుటుంబ పోషణ తో పాటు పిల్లలకు ఉన్నత విద్యలను అందిస్తూ పల్లె జీవనం సాఫీగా కొనసాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం పాడి సంపద పెంపొందించుకోవడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారు. అధిక ధరలు పెట్టి కొనుగోలు చేసిన పాడి సంపద నష్ట పోకుండా ప్రతి మం డలంలో పశు వైద్యాధికారులను, గ్రామపంచాయతీ వారిగా పశు సంవర్ధక సహాయకులను నియామకం చేశారు. జబ్బులు వస్తే మృత్యువాత పడాల్సిందే అంటూ మండల పాడి రైతుల వాపోతున్నారు. ప్రజా ప్రతినిధులు, ఉన్న తాధికా రులు మేల్కొని.. పాడి రైతుల కష్టాలను తీర్చాలని కోరుతున్నారు... ఉన్నా... వారు లేనట్లే..! శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మం డలం చింతల పల్లి మండల పశు సంవర్ధన కార్యాలయం పరిధిలోని పోతుల నాగేపల్లి గ్రామ పంచాయతీలు పశుసంవర్ధక సహాయకులు ఉన్నా... వారు లేనట్లే... అంటూ అందుబాటులో లేరని..ఆ గ్రామ పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామంలో 600 కుటుంబాలు ఉన్నాయి. వీరందరూ ఎక్కువ శాతం వ్యవసాయ రంగం పైన జీవనాధారం పొందుతున్నారు. బోరు బావులు కింద వివిధ రకాల పంట సాగులతో పాటు ప్రత్యన్నయంగా ప్రతి ఇంట జెర్సీ ఆవులు, ముర్రు గేదెలు సుమారు 1000 కి పైగా పోషిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్థానికంగా ఉన్న పాల డైరీ లకు సుమారు ఇంచుమించు 1000 లీటర్ల వరకు పాలను విక్రయిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. జబ్బులు వస్తే అంతే సంగతి.. ఒక్కొక్క జెర్సీ ఆవును రూ.50 వేల నుంచి రూ.80 వేల వరకు పెట్టుబడి పెట్టి కొనుగోలు చేస్తున్నారు. అదేవిధంగా ముర్రు గేదెలను రూ 80 వేల నుంచి రూ. లక్ష పైబడి పెట్టుబడితో పాల ఉత్పత్తి కోసం కొనుగోలు. ఇంత ధరలు పెట్టి కొనుగోలు చేసిన పాడి సంపదకు జబ్బులు వేస్తే అందుబాటులో ఉన్న పశువైద్య సహాయకులకు కనీసం కన్నీటి కూడా చూడరని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి వైద్య సేవలు మూగజీవాలకు అందిస్తున్నామని వాపోతున్నారు. రైతుల నుంచి డబ్బు వసూల్ చేస్తున్నట్లు ఆరోపణ. .మండలంలోని ధర్మపురి సచివాలయ పశుసం వర్ధక సహాయకులు ఇటీవల వైద్య సేవలు అందించడం కోసం ఆకుతోటపల్లి గ్రామ రైతు నుంచి డబ్బు వసూలు చేసినట్లు బాధి త రైతు వ్యక్తం చేస్తున్నాడు. చివరకు జబ్బుల బారిన పడిన ఆవుకు వైద్య సేవలు అందించినప్పటికీ.. సిబ్బందికి సొమ్ము చెల్లించినట్లు చెబుతున్నారు. రూ.60 వేలు పెట్టి కొనుగోలు చేసిన జెర్సీ ఆవు మృత్యువాత పడిందని రైతు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా వినిపించారు. వరుసగా మూడు ఆవులు జబ్బులతో చనిపోయాయని ఆ కుటుంబ సభ్యులు రోదించారు. చేతివాటం ఇస్తేనే పశు సంవర్ధక శాఖ సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నారని పాడి రైతులు వ్యక్తం చేస్తున్నారు... వైద్య సేవలు అందించే వారు లేక అమ్ముకున్న: శంకర్ నాయుడు, పోతుల నాగేపల్లి నాలుగు గేదెలను పోషి స్తూ... వాటి ద్వారా వచ్చే పాలన విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాను. ఏదై నా జబ్బు వస్తే సచివాలయ పశు సంవర్ధక సహాయకులు శ్రీనాథ్ అందు బాటులో లేరు. ఆయన గ్రామంలో తిరిగిన దాఖలాలు లేవు. ఇటీవల దూడ కు జబ్బు వేస్తే చనిపోతుందని, తక్కువ ధరకు అమ్ముకున్నాను... ప్రైవేట్ వ్యక్తులతో చూపిస్తా: రమణారెడ్డి, పోతుల నాగేపల్లి స్థానికంగా ఉన్న పశుసంవర్ధక సహాయకులు అందుబాటులో లేరు. నాకు నాలుగు పాడి ఆవు లు ఉన్నాయి. వాటికి ఏదైనా జబ్బు వేస్తే ప్రైవేట్ పశువైద్య సిబ్బందిచే వైద్య సేవలు అందిస్తున్నాను. ఉన్నతాధికారులు దృష్టి సారించి పాడి రైతులకు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కోరుతున్నాను.

మన భూమి అది మన హక్కు

రైతుల ఆస్తి భద్రత కోసమే రాజముద్ర కలిగిన పాసుపుస్తకాలు పంపిణీ పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి

రైతులకు పట్టాదార్ పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఓబుళదేవరచెరువు, జనవరి 6, ప్రభాతవార్త :

మన ఆస్తి అది మన హక్కు కల్పించే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం గ్రామాల్లో రీ సర్వే చేయించి ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కుసుమవారి పల్లి గ్రామంలో రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా 68 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రైతుల భూముల భద్రత కోసమే ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే జగన్ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు కు దక్కుతుందని తెలిపారు. ఒకవేళ పొరబాటున జగన్ మళ్ళీ అధికారంలోకి వచ్చి ఉండుంటే మన ఆస్తులన్నీ తాకట్టేలో ఉండేవని పేర్కొన్నారు. వైసీపీ తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ తో రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి రాగానే ఈ చట్టాన్ని రద్దుచేస్తూ రెండవ సంతకం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని తెలిపారు. ప్రజల భాగస్వామంతో పుట్టపర్తిని నియోజవర్గాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమ స్థాయిలో తీర్చిదిద్దుతానని ఎంఎల్ఏ పల్లె సింధూరరెడ్డి స్పష్టం చేశారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, కూటమి పార్టీల నాయకులు మండల టీడీపీ కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, సహకార సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, మండల చెరువు సంఘం అధ్యక్షుడు బొడ్డు జయన్న ,మార్కెట్ యార్డ్ పాలకవర్గ సభ్యులు నిజాం, కంచి సురేష్, బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డి, ఏంపీటీసీ శ్రీనివాసులు, జనసేన నాయ కులు మేకల ఈశ్వర్, సతీష్ కొండబోయన, టీడీపీ నాయకులు పొగాకు షపి, అల్లబ కాష్, పొగాకు జాకీర్, ఇడగుట్ట ఆంజనేయులు, చన్నాకేశవులు, ఆంజనరెడ్డి, స్నాబశివారెడ్డి, గంగిరెడ్డి, కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదిత రులు పాల్గొన్నారు.

మడకశిర శాసనసభ్యుడు (ఎంఎస్)రాజు....మనసున్న మారాజు

వారసత్వంతో కాదు పోరసత్వంతో ప్రత్యక్ష రాజకీయాలలో కొచ్చిన రాజు

ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

పదవతరగతి ఫీజుల చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే(దాచిన చిత్రం)

మిన్నంటిన అభిమానం (దాచిన చిత్రం)

మడకశిర జనవరి 06 ప్రభాతవార్త;

వస్తువు కొనాలంటే జేబులో డబ్బుండాలి. గౌరవం పొందాలంటే ఒంటిపై నగుండాలి. మడకశిర నియోజకవర్గంలోని మనిషి కష్టం తీరాలంటే ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు ఎదరుపడితే చాలు ఆప్యాయంగా పలుకరించి ఆనందంగా హత్తుకొని నీ అవసరం ఏమని నిన్నే అడిగి నీ అవసరాన్ని తీరుస్తాడు మడకశిర శాసనసభ్యుడు ఎంఎస్.రాజు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కర్నాటక సరిహద్దుగా మడకశిర నియోజకవర్గం ఉంది. మడకశిర ప్రాంతం కరువు నియోజకవర్గంగా ఉండేది. ఇక్కడ పంట పండిచాలంటే మూడు రకాల భూములు ఉన్నాయి. నీరావరి భూములు, దిన్న భూములు, బంజరు భూములు ఉన్నాయి, కానీ ఎంత పంటలు పండించిన కరువు తాండ విస్తోంటుంది. త్రాగు నీరు కరువై ఇబ్బందులు పడుతున్నా పరిస్థితులు చాలా ఉన్నాయి, ఇలాంటి మడకశిర నియోజకవర్గ ప్రాంతానికి వచ్చాడయ్యో స్వామి నింగి చుక్కల్తో బరువెత్తింది భూమి ఇచ్చాడయ్యో హామి కరువు నేలపై మొలకెత్తించే హామీ లంటూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరుపున పోటీచేసి విజయంతో విజయదరహసంతో మడకశిరలో అడుగుపెట్టి పెట్టడంతో మొదటగా ఎన్నో గ్రామాల్లో బోర్లు వేయించి త్రాగునీరు అందించిన ఘనత ఎమ్మెల్యే ఎంఎస్.రాజుది. మడకశిర నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి పనులు వేగవంతంగా చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. ఎన్నో ఏళ్లుగా పట్టణ నడిబొడ్డు మధుగిరి సర్కిల్‌లో మరియు ప్రభుత్వాసుపత్రి వద్ద ప్రమాద హెచ్చరికలుగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌లను మార్చిన ఘనత ఇతనిదే. ప్రజలకు కష్టం వచ్చిందని తెలిస్తే తనే స్వయంగా సమస్య తీర్చేందుకు కృషి చేస్తాడు. సమస్యలను తెలుసుకొనేందుకు తనే స్వయంగా ప్రజల్లోకి వెళ్లి తాను ఎమ్మెల్యేనని మరచ